WWW.EPAPER.MAHAADAILY.COM
Follow: @ANNTELUGU
ANN తెలుగు
మహా పత్రిక
ఖమ్మం
21-01-2025
భద్రాద్రి కొత్తగూడెం





## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక లొల్లి...!



- గ్రామ సభలో పాల్గొన్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమేష్

05

# పారదర్శక విధానానికి శ్రీకారం

## నాలుగు పథకాలతో సంక్షేమం..!




02

### జనవరి 26 నుండి అమలులోకి

- నేటి నుండి మూడు రోజులపాటు గ్రామసభలు
- పథకాల అవగాహనకు అధికారులు సిద్ధం

సమాజ సంక్షేమం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నాలుగు కీలక పథకాలు జనవరి 26 నుంచి అమలులోకి రానున్నాయి. ఈ పథకాలు అర్హులందరికీ చేరేందుకు ప్రభుత్వం గ్రామసభల నిర్వహణ ద్వారా పారదర్శక విధానానికి శ్రీకారం చుట్టింది. వివరాలు 2లో





## మీరు ఆశించిన అన్ని పనులు చేపిస్తా

### ఎమ్మెల్యే రాందాస్ నాయక్

మీరు ఆశించిన పనులను మీ వార్డుల్లో మీ పదవీ కాలం ముగిసినా మీరు చేసినట్లుగా నే నేను చూపిస్తానని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హామీ ఇచ్చారు. సోమవారం మున్సిపాలిటీ చివరి సాధారణ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వార్డు సభ్యుల ఆవేదనను ఉటంకిస్తూ మాట్లాడారు.

02

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు

### పథకాల లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ



అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.

- అర్హులెవరు ఆందోళన పడవద్దు
- సర్వే ప్రక్రియను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

08

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు

- పథకాల లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ..అర్హులెవరు ఆందోళన పడవద్దు సర్వే ప్రక్రియను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

08

Follow: @ANNTELUGU
21-01-2025 | మంగళవారం, హైదరాబాద్
WWW.EPAPER.MAHAADAILY.COM
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# పారదర్శక విధానానికి శ్రీకారం

## నాలుగు పథకాలతో సంక్షేమం..!




**ఖమ్మం, జనవరి 20, మహా:** సమాజ సంక్షేమం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నాలుగు కీలక పథకాలు జనవరి 26 నుంచి అమలులోకి రానున్నాయి. ఈ పథకాలు అర్హులందరికీ చేరేందుకు ప్రభుత్వం గ్రామ సభల నిర్వహణ ద్వారా పారదర్శక విధానానికి శ్రీకారం చుట్టింది. ఖమ్మం జిల్లాలోని 20 మండలాల పరిధిలోని 589 పంచాయతీల్లో జనవరి 21 నుంచి 23 వరకు గ్రామసభలు జరుగనున్నాయి. పట్టణ ప్రాంతాల్లో వార్డు సభల ద్వారా పథకాల అవగాహన కల్పిస్తారు.

**రైతుల శ్రేయస్సుకు "రైతు భరోసా".**

సాగుకు అనువైన భూమి కలిగిన రైతులకు "రైతు భరోసా" కింద ఏడాదికి ఎకరానికి రూ.12 వేలు అందజేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇది పంట సాగులో పెట్టుబడులకు మద్దతు అందించడమే లక్ష్యంగా రూపొందించబడింది. ఈ పథకం ద్వారా జిల్లా వ్యాప్తంగా దాదాపు 3 లక్షల పైగా రైతులు లబ్ధి పొందనున్నారు.

**ఉపాధి కూలీలకు "ఇందిరమ్మ ఆత్మీయ భరోసా".**

భూమి లేని ఉపాధి కూలీలకు ఈ పథకం కింద రెండు విడతల్లో ఏడాదికి రూ.12 వేలు అందజేస్తారు. గత ఏడాది కనీసం 20 రోజులు ఉపాధి హామీ పనులు చేసినవారికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది.

**గ్రామసభల పారదర్శకత**

దరఖాస్తుల పరిశీలన ప్రక్రియకు తహసీల్దార్లు, వ్యవసాయ అధికారులు బాధ్యత వహిస్తారు. సర్వేలో పేరు రానివారు గ్రామసభల ద్వారా దరఖాస్తులు సమర్పించుకోవచ్చు. ప్రతి దరఖాస్తుపై గ్రామసభల ఆమోదం అనంతరం అర్హులకు పథకాలను అందిస్తారు.


**ఇతర పథకాల ద్వారా సాధికారత**

కొత్త రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ వంటి ఇతర పథకాలు అర్హుల జీవితాలను మెరుగుపరిచే దిశగా ముందుకు సాగుతాయి. జిల్లా వ్యాప్తంగా కొత్తగా రేషన్ కార్డుల కోసం దాదాపు 65 వేల మంది దరఖాస్తు చేసుకొని ఉన్నారు. వీరందరికీ నాలుగు పథకాల అమలులో ప్రభుత్వం అవకాశం కల్పించనుంది.



**అమలులో దృఢమైన నిర్ణయం**

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పథకాల అమలుపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేరేలా ప్రతి అధికారి కృషి చేయాలని స్పష్టం చేశారు. పథకాలను నిరంతర ప్రక్రియగా కొనసాగించి, అందరికీ సంక్షేమ సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన విధానమని వెల్లడించారు. నాలుగు పథకాలతో పేదలకు భరోసా కల్పిస్తూ ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని బలోపేతం చేస్తోంది. గ్రామసభల ద్వారా ప్రజా పాలనకు న్యాయం చేస్తూ, పథకాలను పారదర్శకంగా అమలు చేయడం ప్రభుత్వ లక్ష్యంగా నిలిచింది.



## మీరు ఆశించిన అన్ని పనులు చేపిస్తా

### ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**వైరా, జనవరి 20, మహా:** మీరు ఆశించిన పనులను మీ వార్డుల్లో మీ పదవీ కాలం ముగిసినా మీరు చేసినట్లుగా నే నేను చూపిస్తానని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హామీ ఇచ్చారు. సోమవారం మున్సిపాలిటీ చివరి సాధారణ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వార్డు సభ్యుల ఆవేదనను ఉటంకిస్తూ మాట్లాడారు. మొత్తం వైరా కు బాధ్యత వహిస్తున్న మీకు వైరా ప్రాజెక్ట్ ఒక ఆస్తి. దాని లోకి గోదావరి నీళ్లు వచ్చే ఏప్రిల్ ,మే నెల నుంచి వచ్చే అవకాశం ఉందని, స్వయంగా ముఖ్య మంత్రి చేత ఆ ప్రాజెక్ట్ ను మంత్రులందరి సహకారం తో సాధించుకున్నట్లు చెప్పారు. చెరువు బజారుకు వెళ్ళే రోడ్డు కాంట్రాక్టర్ ను మార్చమని త్వరలో రోడ్డు పనులు ప్రారంభించుకుంటామన్నారు. 100 పడకల ఆసుపత్రిని, సమీకృత గురుకుల పాఠశాల ను వైరా కు సాధించుకున్నామని ఇవన్నీ మీ పాలనలోనే సాధించుకున్నట్లు ఎమ్మెల్యే గుర్తు చేశారు. అందువలన ఎవరూ అసంతృప్తి తో ఉండొద్దని కోరారు. అనంతరం పాలక వర్గ సభ్యులు కార్యాలయ సిబ్బంది ఎమ్మెల్యే ను ఘనంగా సత్కరించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ నాయకులను సభ్యులను పరస్పరం సన్మానించుకున్నారు.

## గ్రామసభలు ప్రశాంతంగా నిర్వహించాలి

### మండల ప్రత్యేక అధికారి ఎన్ విజయలక్ష్మి




**ముదిగొండ జనవరి 20(మహా న్యూస్ ):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తున్న ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలపై ప్రతి గ్రామంలో గ్రామసభలు ప్రశాంతంగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి ఎన్ విజయలక్ష్మి అన్నారు.ముదిగొండ రైతు వేదికలో గ్రామసభల నిర్వహణపై వివిధ శాఖల అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులతో సోమవారం సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన పేద ప్రజలకు పథకాలను అందించేందుకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు.గ్రామసభలో పాల్గొనే ప్రతి అధికారి గ్రామ ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు. ప్రతి అధికారి సమయపాలన పాటించి,గ్రామ సభల్లో పాల్గొవాలన్నారు.గ్రామ సభలో అనుకోకుండా జరిగే కొన్ని సంఘటనలకు అధికారులు బాధ్యులు కావద్దన్నారు.ప్రతి ఒక్కరు ఇచ్చే దరఖాస్తులను స్వీకరించాలన్నారు. గ్రామసభలలో పాల్గొనే అధికారులు ప్రజలకు తప్పుడు సమాచారాన్ని ఇవ్వొద్దన్నారు.సభలలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలన్నారు.గ్రామాల్లో గ్రామసభ గురించి చాటింపు వేయించాలన్నారు. ఈసమావేశంలో మండల తాసిల్దార్ సునీతఎలిజిబెత్,ఎంపిడిఓ ఎస్ శ్రీధర్ స్వామి,ఏఓ వేణుయాదవ్,ఎంపీఓ వాల్మీకి కిషోర్,ఐకెపి ఏపిఎం వాలూరి కల్పన, ఈజీఎస్ ఏపీఓ అడపాల రంగనాయకమ్మ, పంచాయతీ కార్యదర్శులు,అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల ను పరామర్శించిన ఆర్జేసి కృష్ణ



**ఖమ్మం రూరల్, జనవరి 20, మహా:** ఇటీవల రాజీవ్ గృహ ప్రాంతంలో మరణించిన ఎస్.బి. ఐ.టి. కళాశాల పూర్వ విద్యార్థి పందెపు సంజయ్ తల్లిదండ్రుల ను ఎస్.బి. ఐ.టి., ఆర్జేసి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ సోమవారం పరామర్శించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘటన పై అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరపాలని కోరారు.తాను కూడా ఈ విషయమై అధికారుల తో మాట్లాడుతా నని తెలిపారు.భవిష్యత్ లో తాము కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు కొత్తా సీతారాములు, కళాశాల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్,అకడమిక్ డైరెక్టర్ గుండాల ప్రవీణ్ ,తదితరులు పాల్గొన్నారు

## అపరిశుభ్రత పై మున్సిపల్ కమిషనర్ సీరియస్




**ఖమ్మం సిటి, జనవరి 20, మహా:** అపరిశుభ్రతపై మున్సిపల్ కమిషనర్ అభిలాష్అగస్త్య సీరియస్ అయ్యారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్న ఉద్యోగులను సస్పెండ్ చేయడమే కాకుండా, మరికొందరికి షోకాజ్ నోటీసులు ఇచ్చారు. సోమవారం నాడు నగర పరిధిలోని పలు డివి జన్లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. అసిస్టెంట్ కమిషనర్ తో కలిసి 21, 37 డివిజన్లో శానిటే షన్ పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. 37వ డివిజన్లో రోడ్లు, కాలువల పరిశుభ్రత తనిఖీ చేయగా కొన్ని ప్రాంతాల్లో అవి శుభ్రంగా లేకపోవడం గమనించారు. ఇలాంటి నిర్లక్ష్యం పునరావృతమైతే సంబంధిత జవాన్, సానిటరీ ఇన్స్పెక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. అదేవిధంగా 21వ డివిజన్లో పర్యటన సందర్భంగా రోడ్లపై చెత్తకుప్పలు, కాలువలు శుభ్రంగా లేకపోవ డం వల్ల సంబంధిత జవాన్ బి. శ్రీనివాస్ను సస్పెండ్ చేయాలని అసిస్టెంట్ కమిషనర్ కి ఆదేశాలు ఇచ్చారు. అలాగే సానిటరీ సూపర్వై జర్కు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి డివిజన్ పరిధిలోని సానిటరీ ఇన్స్పెక్ట ర్లు, జవాన్లు తమ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచడం బాధ్యతగా తీసుకోవాలనీ, రోడ్లు, కాలువలు శుభ్రంగా లేకపోతే సంబంధిత అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిషనర్ స్పష్టం చేశారు. ప్రతి డివిజన్లో ప్రతిరోజు పరిశుభ్రత మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.రెండు రోజుల క్రితం మున్సిపల్ ఉద్యోగి సాంబయ్యకు సైతం షోకాజ్ నోటీసు జారీ చేసిన విషయం విదితమే.

# ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యత ఇవ్వండి



### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం, జనవరి 20, మహా:** ప్రజావాణి దరఖా స్తుల కు ప్రాధాన్యత నిచ్చి త్వరితగతిన పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి, సంబంధిత అధికా రులకు పరిష్కారానికి ఆదేశాలు ఇచ్చారు. ముదిగొండ మండలంలో క్రొత్తగా నియమించ బడిన రేషన్ డీలర్లకు కార్డుల విభజన చేయగా, తమకు సంబంధించిన కార్డులకు సంబంధించి రేషన్ బియ్యం దూరం వెళ్ళితీసుకోవడం జరుగుతున్నట్లు, దీంతో ఇబ్బందిగా ఉందని, రేషన్ కార్డుల సమవిభజనకు కోరగా, ఖమ్మం ఆర్డీవో కు పరిష్కారానికి కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం, మత్కేపల్లి నామారం కు చెందిన చిలక సైదులు, తనకు గల సర్వే నెం. 371, 383, 386/ఇ, 387/ఇ2, 388/ఇ2, 293/ఏ, 297 లోని భూమికి విలువ ధ్రువీకరణ పత్రం ఇవ్వగలందులకు కోరగా, ఖమ్మం ఆర్డీవో కు తగుచర్యకు ఆదేశించారు. వేంసూరు మండలం వేంసూరు గ్రామం నుండి బింగి సత్యనారాయణ, తనకు సర్వే నెం. 103/1/10 లో గల భూమిని రెవెన్యూ అధికారులు పొరపాటున మరొకరి పేరున నమోదుచేసి, పాస్ పుస్తకం జారీచేసారని, విచారించి న్యాయం చేయాలని కోరగా, కల్లూరు ఆర్డీవో కు తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. స్థానిక ప్రకాష్ నగర్ నుండి ఓదెల వనిత, తాను దివ్యాంగురాలినని, తనకు రేషన్ కార్డ్, పెన్షన్ మంజూరుకు కోరగా, డిఆర్డీవో కి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. కల్లూరు మండలం ఎర్రబోయినపల్లె నుండి పొట్రూ భారతమ్మ, తన కుమారులు తన 3 ఎకరాల భూమి తీసుకొని, తనను చూడకుండా గెంటి వేశారని, తన పొలం, తనకు ఇప్పించమని కోరగా, కల్లూరు ఆర్డీవో కు విచారించి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం నుండి ఎస్కె. రహీమ్, తాను పేదవాడినని, తనకు భార్య, ఇద్దరు పిల్లలు, కిరాయి ఇంటిలో అద్దె కట్టలేని పరిస్థితి ఉందని, ఇందిరమ్మ ఇల్లు, ఇంటి స్థలం కానీ ఇప్పించాలని కోరగా, నగరపాలక సంస్థ కమీషనర్ కు పరిశీలనకై ఫార్వార్డ్ చేశారు. కొనిజర్ల మండలం గోపవరం గ్రామం నుండి మార్కాపుడి సుమలత, తాను బి.టెక్. చదువుకొని, నిరుద్యోగిగా ఇంటి వద్ద ఉన్నట్లు, అవుట్ సోర్సింగ్ లో ఉపాధికై కోరగా, జిల్లా ఉపాధి కల్పన అధికారిణి కి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఏన్కూరు మండలం గార్లఒడ్డు గ్రామం నుండి కొర్ర సీత, తనకు తల్లాడ మండలం గోపాల్ పేట లో గల సర్వే నెం. 241/ఈ/1 గల భూమిని ఆన్లైన్ లో ఎక్కించి, కొత్త పాస్ బుక్ మంజూరుకు కోరగా, అదనపు కలెక్టర్/ఆర్డీవో లకు తగుచర్యకై ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో అరుణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం జిల్లా కార్యదర్శి గా సత్యనారాయణ



**నేలకొండపల్లి, జనవరి 20 మహా:** తెలంగాణ గౌడ సంఘం జిల్లా కార్యదర్శి గా నేలకొండప ల్లి కి చెందిన జెర్రిపోతుల సత్యనారాయణ ను నియమించారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు కత్తి నెహ్రూ సోమవారం నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా సత్యనారా యణ మాట్లాడారు... గౌడ సంఘం అభివృద్ధి కి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. తన పై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలం లోని పలువురు సత్యనారాయణ నియామకం పట్ల హర్షం ప్రకటించారు. ఘనంగా సన్మానించారు.




# శానిటేషన్ పై కమిషనర్ సమీక్ష

**ఖమ్మం, జనవరి 20, మహా:** ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ అభిలాష్ అగస్త్య శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. డివిజన్లలో శానిటేషన్ పనులను మెరుగుపరచే దిశగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి డివిజన్‌లో ఉదయం 5:30 గంటల నుండి 11 గంటలలోపు గార్బేజ్ పాయింట్లను పూర్తిగా శుభ్రపరచాలని సూచించారు. డోర్ టు డోర్ మురుగు కలెక్షన్, కాలువల శుభ్రత పనులను నిరంతరం కొనసాగించాలని పేర్కొన్నారు. ప్రతి డివిజన్‌లో ఉన్న ఓపెన్ ప్లాట్లను శుభ్రం చేయడానికి మధ్యాహ్నం సమయంలో ఇద్దరు కార్మికులను నియమించాలన్నారు. రోజుకు ఒక ఓపెన్ ప్లాట్‌ను శుభ్రపరిచేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. పనుల్లో ఆలస్యం లేదా నిర్లక్ష్యానికి సంబంధిత సూపర్వైజర్లు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం ఖాయమని హెచ్చరించారు. ట్రాక్టర్ లేదా ఆటో డ్రైవర్లు అందుబాటులో లేకపోతే సానిటరీ సూపర్వైజర్ ముందుగానే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వాహనాల్లో ఏదైనా రిపేర్ ఉంటే, వెంటనే కమిషనర్ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. రోజువారీగా డివిజన్‌లో హాజరైన కార్మికుల అటెండెన్స్ వివరాలను కమిషనర్‌కు పంపించాలన్నారు. శుభ్రం చేసిన గార్బేజ్ పాయింట్ల, ఓపెన్ ప్లాట్ల ఫోటోలను ప్రత్యేకంగా పంపించాలని ఆదేశించారు. ప్రతి డివిజన్‌లో జరిగే శానిటేషన్ పనుల ప్రణాళికను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. కమిషనర్ ఆదేశాలపై సానిటరీ సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని సూచిస్తూ సమీక్ష ముగించారు.

# విద్యార్థులకు కోడిగుడ్లు అందించలేము

## : ఏఐటీయూసీ

- కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలి: మల్లేష్
- ఎంఈవో కార్యాలయం ఎదుట వంట కార్మికుల ధర్నా
- ఎంఈవో కు వినతీ పత్రం అందజేత




**పాలేరు, జనవరి 20,మహా:** తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కూసుమంచి మండల కమిటీ ఆధ్వర్యంలో, సోమవారం మండల కేంద్రంలోని ఎంఈవో కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ ధర్నా చేపట్టారు. సమస్యలను పరిష్కరించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మండల విద్యాశాఖ అధికారి రాయల వీరస్వామి కి అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి గుండెపంగు మల్లేష్ మాట్లాడుతూ.. మార్కెట్ ధరలకు అనుగుణంగా కోడి గుడ్ల ధరలు లేనందున విద్యార్థులకు కోడిగుడ్లు అందించలేమని మార్కెట్ లో రూ.8 రూపాయలకు లభిస్తుంటే ప్రభుత్వం కేవలం రూ.5 రూపాయలు చెల్లిస్తుందని అన్నారు. ప్రభుత్వమే కోడిగుడ్లను సరఫరా చేయాలనీ డిమాండ్ చేశారు. అదేవిధంగా గత తొమ్మిది నెలలుగా పెండింగ్ లో ఉన్న కోడిగుడ్ల బిల్లులు సైతం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. వంట సందర్భంలో జరుగుతున్న ప్రమాదాలకు ప్రతి కార్మికురాలకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించి రూ. 10 వేల రూపాయల వేతనాన్ని చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు నెల్లూరు కోటమ్మ, మండవ కృష్ణ కుమారి మండల కమిటి సభ్యులు నందిని, సుగుణ, రాణి, రాములమ్మ, దూది, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# టీచర్లపై అరాచక శక్తుల దాడులు అరికట్టాలి

- హెచ్ఎం రాములపై దాడికి పాల్పడ్డ వారిని శిక్షించాలి
- ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలి
- టీఎస్ యూటీఎఫ్ కూసుమంచి మండల కమిటీ డిమాండ్



**పాలేరు, జనవరి 20,మహా:** ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులపై అరాచక శక్తుల దాడులను అరికట్టాలని ఉపాధ్యాయ సంఘాల పిలుపుమేరకు టీఎస్ యూటీఎఫ్ కూసుమంచి మండల శాఖ ఆద్వర్యంలో మండలం లోని వివిధ పాఠశాలలో నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో పాల్గొన్న కూసుమంచి మండల కమిటీ అధ్యక్షులు చిలకల.శ్రీనివాసరావు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుక్కుగూడ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. రాములు పైదాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరడం జరిగింది. ఇట్టి నిరసన కార్యక్రమంలో మండల విద్యాశాఖధికారి రాయల.వీరస్వామి, సీనియర్ సభ్యులు రేల. విక్రమ్ రెడ్డి, జుబేద,సంధ్యా రాణి సుజాత ఇంకా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# గ్రామసభలు సద్వినియోగం చేసుకోండి

## సంక్షేమ పథకాల జాబితాల పై అభ్యంతరాలు ఉంటే తెలియచేయండి





కామేపల్లి జనవరి 20 (మహా ) మండల పరిధిలో ఈనెల 21 నుండి 23 వరకు జరుగు గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి ఎంవి మధుసూదన్ ఎంపీడీవో రవీందర్ తహసిల్దార్ సుధాకర్ లు అన్నారు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ సభల నిర్వహణ విధానంపై మండల అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు గ్రామ సభల్లో భాగస్వాములు కావాలని అందుకు పంచాయతీ కార్యదర్శులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాల యొక్క అర్హులు తెలియపరచి అనర్హులు ఎవరైతే ఉన్నారో వారిని మళ్లీ దరఖాస్తు చేసుకునే విధంగా కృషి చేయాలి అని కోరారు ప్రజలు తమకు అనుగుణంగానే నిరంతర ప్రక్రియ విధానంలో సంక్షేమ పథకాలు అందుతాయని వివరించాలని తెలిపారు అధికారులు ప్రజలతో భాగస్వాములయి పథకాలు ప్రజలకు చేరువయ్యేలా విధానంతో ముందుకు సాగాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తారా దేవి మండల పంచాయతీ విస్తరణ అధికారి ప్రభాకర్ రెడ్డి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సక్రు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం కమిషనరేట్లో పట్టుబడిన 216 కిలోల గంజాయి దహనం



**ఖమ్మం, జనవరి 20, మహా:** వివిధ కేసుల్లో పట్టుబడిన గంజాయిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ నేతృత్వంలో సోమవారం శాస్త్రీయ పద్ధతిలో దహనం చేశారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్లోని వివిధ పోలీస్ స్టేషన్లలో పట్టుబడిన, సీజ్ చేసిన 216 కిలోల ఎండు గంజాయిని అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, టాస్క్ ఫోర్స్ ఏసీపీ రవి పర్యవేక్షణలో ఖమ్మం జిల్లా తల్లాడ మండలం గోపాల్‌పేట గ్రామంలో ఉన్న ఏడబ్ల్యూఎం కన్సల్టెన్సీ బైయో వెస్టెజ్ బర్నింగ్ ప్లాంట్ లో దహనం చేశారు. ఖమ్మం త్రీ టౌన్ , ఖమ్మం ఖానాపురం హావేలి,, వేంసూరు, వి.యం.బంజారా, వైరా , ఎర్రుపాలెం ,మధిర ,బోనకల్లు, కారేపల్లి, ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్లకు సంబంధించిన 18 కేసుల్లో గంజాయి అక్రమ రవాణా, అమ్మకాలు జరిపిన నేరస్థులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు అడిషనల్ డిసీపీ తెలిపారు. జిల్లా పోలీస్ స్టేషన్లలో నిల్వ ఉన్న గంజాయి సరకును కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల గెజిట్ నోటిఫికేషన్ల ఆధారంగా పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు నిర్వీర్యం చేశామన్నారు. కార్యక్రమంలో సీసీఆర్బీ సిఐ స్వామి, తల్లాడ ఎస్సై కొండలరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక లొల్లి...!

## గ్రామ సభలో పాల్గొన్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమేష్



**నేలకొండపల్లి, జనవరి 20 మహా:** మండలంలోని ఆచార్లగూడెం లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ను లబ్ధిదారులకు కేటాయించేందుకు సోమవారం ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎల్.రమేష్ ఆధ్వర్యంలో గ్రామ సభ ను నిర్వహించారు. గ్రామంలో నిర్మించిన 18 ఇళ్ల కు లబ్ధిదారుల ను ఎంపిక చేసేందుకు ఇందిరమ్మ కమిటి సభ్యులతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. అధికారులు సిద్ధం చేసిన అర్హుల జాబితా ను ప్రకటించారు. వీటి పై అభ్యంతరాలను స్థానికులు వ్యక్తం చేశారు. ఇంకా గ్రామంలో అర్హత ఉన్న వారు చాలా మంది ఉన్నారని వారికి కూడ ఇవ్వాలని కోరారు. ఈ నేపథ్యంలో అధికారులతో వాగ్వివాదం కు దిగారు. కాగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చోరవ తీసుకుని వారితో ప్రత్యేకంగా చర్చించారు. వారి వివరాలను స్వయంగా నమోదు చేసుకున్నారు. వీరికి మిగిలిన స్థలాలను కేటాయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జె.మానిక్రావ్, మండల పంచాయతీ అధికారి శివ, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ బీ.రవి, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, ఇందిరమ్మ కమిటి సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి ప్రభుత్వం లక్ష్యం



**నేలకొండపల్లి, జనవరి 20 మహా:** గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు. మండలంలోని ఆచార్లగూడెం గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం కు సోమవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..తెలంగాణ లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని రంగాలలో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. మంత్రి శ్రీనివాస రెడ్డి అభివృద్ధి ని పరుగులు పెట్టిస్తున్నారని పేర్కొన్నారు. బోనస్ తో రైతుల కు ఎంతో ప్రయోజనం జరిగిందని అన్నారు. నాలుగు పథకాలతో అన్ని వర్గాల వారిని అదుకునేందుకు చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజిని, యం. వెంకన్న, బచ్చలకూరి పెద్ద మైసయ్య, కొత్తపల్లి సుబ్బారావు. వెంకట్రామయ్య, రామయ్య, చంద్రశేఖర్, భూచక్రవర్తి, సైదా, సాయినవీన్, లాల్పాషా, నజీర్ పాప నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఆర్టిజన్ల జేఏసీ దీక్షలు ప్రారంభం

## ప్రారంభించిన ఎస్ కే అన్వర్ , ఎం.ప్రసాద్




**ఖమ్మం సిటి, జనవరి 20, మహా:** విద్యుత్ సంస్థలలో అనేక ఏళ్ల తరబడి అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న కార్మికులను వారి అర్హతలను బట్టి కన్వర్షన్ చేయాలని రాష్ట్రవ్యాప్త జేఏసీ పిలుపులో భాగంగా ఈరోజు ఖమ్మం న్ పీడీసీఎల్.స్.ఇ కార్యాలయం ఎదుట ఐదు రోజుల దీక్షలు ప్రారంభమయ్యాయి . ఈ దీక్షలలో , జేఏసీ చైర్మన్ గంటా శ్రీనివాసరావు , కన్వీనర్ కాముని ఉపేందర్ , నాయకులు అన్వర్ , కో కన్వీనర్ ఎల్వీ కృష్ణారావు , కో చైర్మన్ ధరావత్ గోపి , సహాయ కార్యదర్శి బాధావత్ చందర్ , ఫైనాన్షియల్ సెక్రెటరీ జక్కంపూడి నరేష్ , ఆర్గనైజషన్ కార్యదర్శి ఎం. సంధ్యారాణి , బి.నాగేశ్వరరావు , ఈ.నరేష్ , ఎస్.కె రంజాన్ వలి , డి.రవికుమార్ , జి.నాగరాజు , అప్పిరెడ్డి , జానయ్య , ఆర్ రాజు తదితర కార్మికులు పాల్గొన్నారు . ఈ యొక్క దీక్ష శిబిరాన్ని రాష్ట్ర జేఏసీ బాధ్యులు ఖమ్మం జిల్లా ఇన్చార్జిపేట్ చెప్పమ్మా , ఎన్నమల్ల.నరేందర్ , పాల్గొన్నారు . వీరికి వివిధ విద్యుత్ సంఘాల నాయకులు , సీఐటీయూ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం ప్రసాద్ , 1535 నాయకులు బి విఎస్ మూర్తి , కంపెనీ కార్యదర్శి , ముడిక శ్రీనివాస్ , టీ ఆర్ వి కె ఎన్ జిల్లా అధ్యక్షులు.బి.ఉపేందర్ , 1104 వి. కిరీటా , చారి , నాయకులు తమ సంఘీభావనను మద్దతును తెలిపారు . ఐదు రోజులుగా జరిగే ఈ కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని నిర్వాహకులు తెలియపరిచినారు . ప్రభుత్వము అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని , ఆర్టిజన్ల కన్వర్షన్ చేయడం వల్ల విద్యుత్ సంస్థలపై పెద్దగా భారం పడదని ఈ సందర్భంగా పేర్కొన్నారు . కావున యాజమాన్యము , ప్రభుత్వము కలగజేసుకొని వెంటనే ఈ కార్మికులకి న్యాయం చేయాలని జేఏసీ డిమాండ్ చేసింది .



## సిపిఐ ఆధ్వర్యంలో
# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**ఖమ్మంరూరల్ జనవరి 20మహా :** ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్డు లోని లెప్రసీ కాలనీకి చెందిన మరియమ్మ కు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ. 30 వేల చెక్కును సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఇంటి వద్దకు వెళ్లి సోమవారం అందజేశారు. వైద్య ఖర్చుల నిమిత్తం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఫారసు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ సహకారంతో మంజూరు అయింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు దండి రంగారావు , వెంపటి సురేందర్, వెంపటి రాము, బూరెల రాము, యువజన సంఘం సభ్యులు మిరియాల నరుణ్ తేజ్, అక్కినపల్లి దేవా చారి , రెబ్బగొండ్ల గోపి, పానమాకుల కృపాకర్, దైద జేమ్స్, పేరాల శ్రీను, మల్లేష్, కాలనీ పెద్దలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుడు పై దాడి సిగ్గుచేటు
# ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలి

**ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు**

**నేలకొండపల్లి, జనవరి 20 మహా:** తుక్కగూడ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు పై దాడి చేయటం సిగ్గుచేటు అని ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ప్రతినిధి యూటీఎఫ్ మండల కార్యదర్శి తొర్తి గురవయ్య పేర్కొన్నారు. మండలం లోని పలు ప్రభుత్వ పాఠశాలలో సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... రంగారెడ్డి జిల్లా, తుక్కగూడ పాఠశాల లో అయ్యప్ప మాలధారణ విద్యార్థికి మోకాలు తగిలిందని హెచ్ఐయం రాములు పై దాడి చేశారని అన్నారు. అసభ్య పదజాలంతో దూషించి..... విచక్షణ రహితంగా దాడి చేయటం సరికాదని అన్నారు. అదే విధంగా పర్నీచర్ ను ధ్వంసం చేశారని ఆరోపించారు. ఇంత జరిగినా పోలీసులు కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నారని అన్నారు. వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా కొటగిరి లో ఉపాధ్యాయుడు పై దాడి చేశారని అన్నారు. ఉపాధ్యాయులు ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారని, వారికి రక్షణ కల్పించాలని కోరారు. ఉపాధ్యాయుల పై ఆరాచక శక్తుల దాడిని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మందడపు శ్రీనివాసరావు, రామారావు, గోవిందరావు, సత్యనారాయణ, శ్రీనివాసరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.






## కబ్జాలతో కుంచించుకు పోతున్న ఖానాపురం
# చెరువుని రక్షించండి

**అధికారులకు సిపిఎం వినతి**

**ఖమ్మం సిటి, జనవరి 20, మహా:** ఖానాపురం చెరువు చుట్టూ ఉన్న ప్రాంతం మరియు చెరువుకి వెళ్లడానికి ఇల్లెందు మెయిన్ రోడ్ నుంచి డొంక రోడ్డు చెరువు చుట్టూ ఉన్న డొంక రోడ్డు క్రమేపి ఆక్రమణలకు గురవుతున్నదని, ఈ ఆక్రమణల వలన రాను రాను చెరువు కుంచించుకు పోతున్నదని అడిగే వారు లేక కబ్జాదారులు ఇస్టారీతిగా చెరువు స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని, ఇదంతా గతంలో ఉన్న మరియు ప్రస్తుత అధికార పార్టీ నాయకుల అండదండలతో, అధికార బలంతో జరుగుతున్నదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ ఆరోపించారు, తక్షణమే అధికారులు స్పందించి ఖానాపురం చెరువును కబ్జాదారుల నుండి రక్షించి చెరువు చుట్టూ ఉన్న డొంక రోడ్డును ఫార్మేషన్ చేయాలని, ఇల్లందు మెయిన్ రోడ్డు నుండి చెరువు కట్టకు వెళ్లే దారిని కూడా రోడ్డు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. సోమవారం ఖానాపురం హవేలీ సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో నాయకులు ఖానాపురం చెరువును, కబ్జాకు గురైన స్థలాలను పరిశీలించడం జరిగింది, ఈ సందర్భంగా సిపిఎం హవేలి మండల కార్యదర్శి దొంగల తిరుపతిరావు మాట్లాడుతూ గతంలో ఈ చెరువు నుండి నీటిని వ్యవసాయ భూములకు వాడుకునే వారని క్రమేపి ఖమ్మం నగరం విస్తరణలో భాగంగా ఖానాపురం గ్రామం కూడా విస్తరించి చిన్నచిన్న కాలనీలు, ప్రాంతాలుగా విస్తరించి ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం వల్ల ఆ ప్రాంతంలో ఉన్నటువంటి మురికి నీటితోపాటు పైన ఉన్న పాండురంగాపురం, జయనగర్ డ్రైనేజీ వాటర్ అంతా చెరువులోకి వదలటం వల్ల చెరువులో నీరు కూడా కలుషితమై చేపలు పట్టుకునే బెస్త వారికి కూడా ఇబ్బందికరంగా తయారైందని, అలాగే చెరువు అలుగు వద్ద రంధ్రం పడి నీరు వృధాగా కిందకు పోతుందని వృధాగా పోయే నీటిని ఆగేవిధంగా చర్యలు చేపట్టాలని, ఈ సమస్యలపై ఖమ్మం కమిషనర్ గారు చొరవ తీసుకొని చెరువు నీరు కలుషితం కాకుండా చూడాలని కోరారు, లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పిన్నింటి రమ్య, ఎస్ నవీన్ రెడ్డి, డివిజన్ కమిటీ సభ్యులు పోతురాజు వెంకటి, కత్తుల అమరావతి, గాలి వెంకటాద్రి, మండల నాయకులు జట్ల ఆనందరావు, నల్లమల సత్యనారాయణ, మాచర్ల గోపాల్, వేదగిరి మురహరి, గడిపల్లి వెంకటేశ్వర రావు, స్థానికులు రామాచారి, వాకధాని శ్రీహరి, బుడిగ శ్రీను, పిన్నింటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి



**ఖమ్మం క్రైమ్, జనవరి 20, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో క్లాస్ రూమ్‌లో పాఠాలు బోధిస్తూ ఉపాధ్యాయుడు పిల్లి రమేష్(44) ఒక్కసారిగా కుప్పకూలి గుండెపోటుతో మరణించాడు . ప్రభుత్వ ఉపాధ్యాయుడు. దీంతో విద్యార్థులు ,తోటి ఉపాధ్యాయులు.. ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. రమేష్ ప్రతి రోజూ ఖమ్మం నుంచి ఇల్లందు ప్రభుత్వ పాఠశాలకు వచ్చి విధులు నిర్వర్తిస్తున్నారు. సోమవారం ఉదయం ఉపాధ్యాయుడు రమేష్ ఎప్పటి లాగానే ఇల్లందుకు చేరుకోగానే చాతిలో కొంచెం నొప్పి అనిపించడంతో.. ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి గ్యాస్ సమస్యకు సంబంధించిన టాబ్లెట్స్ తీసుకొని వేసుకున్నారు. కాస్త ఉపశమనం అనిపించగానే పాఠశాలకు వెళ్లాడు. పాఠశాలకు వెళ్లి క్లాస్ రూమ్‌లో విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. తోటి ఉపాధ్యాయులు ఆయన్ను హుటాహుటిన ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడి డాక్టర్లు సిపిఆర్ చేసినప్పటికీప్రాణాలు నిలవలేదు. పరీక్షించిన వైద్యులు ఉపాధ్యాయుడు మృతి చెందాడని తెలపగానే తోటి ఉపాధ్యాయులు , విద్యార్థులు కన్నీటి పర్యంతం అయ్యారు. మృతి చెందిన ఉపాధ్యాయుడు స్కూల్ అసిస్టెంట్ హోదాలో ఫిజిక్స్ బోధిస్తున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.


# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం భూమిలేని పేదలందరికీ వర్తింపజేయాలి

**కార్పొరేషన్ పరిధిలోనీ వ్యవసాయ కార్మికులందరికీ 12 వేలు ఇవ్వాలి**

- జాబ్ కార్డ్ ఇచ్చి ఉపాధి హామీ పనులు చూపాలి
- సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్
- ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీజ కు వినతి పత్రం అందజేయడం జరిగింది.



**ఖమ్మం సిటి,జనవరి20, మహా:** ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాధపాలెం మండలానికి చెందిన భూమిలేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ఉపాధి హామీ పనితో సంబంధం లేకుండా వర్తింపజేయాలని సీపీఐ (ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం నాడు సీపీఐ (ఎం) రఘునాధపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీజ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వై విక్రమ్ మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో వందలాదిమంది ప్రజలు ఈ పథకానికి దరఖాస్తులు చేసి ఉన్నారని వారన్నారు. కానీ పథకం అమలు తీరు వచ్చేసరికి నామమాత్రంగా లబ్ధిదారులందరీని కుదించినట్టుగా కనబడుతుందన్నారు. గ్రామంలో భూమిలేని పేదలు అనేకమంది ఉంటే కేవలం గ్రామానికి 10 నుంచి 20, 30 మందిని మాత్రమే లబ్ధిదారులుగా లిస్టు ప్రకటించారని వారు తెలియజేశారు. ఉపాధి హామీ పనితో సంబంధం లేకుండా భూమిలేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద 12000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో కూడా విలీనమైన గ్రామాల్లో నేటికీ వ్యవసాయ ఆధారిత ప్రాంతాలు ఉన్నాయని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో ఉన్న వ్యవసాయ కూలీలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలో పేదలకు వర్తించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం సంవత్సరానికి 12 వేల రూపాయలు వర్తింపచేయాలన్నారు. ఇప్పటికే పేదలకు ఉపాధి హామీ కోల్పోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో ఉపాధి హామీ పనులు పేదలకు కల్పించే విధంగా ప్రజలందరికీ ఉపాధి హామీ జాబ్ కార్డులు ఇప్పించేందుకు చొరవ చూపాలని, లేనిపక్షంలో పేదలను సమీకరించి ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రఘునాధపాలెం మండల కార్యదర్శి ఎస్ నవీన్ రెడ్డి, నాయకులు షేక్ రహీం, అక్బర్, మైబు, షరీఫ్, యాకూబ్, లాల్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.




# హామీ ఇచ్చిన గ్యారంటీ పథకాలను అమలు చేయాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు**




**వైరా, జనవరి 20, మహా:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన గ్యారంటీ పథకాలను అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు కోరారు. ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీలో నివసిస్తున్న అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఉపాధి కార్మికులకు 12 వేల రూపాయల స్కీం అందజేయాలని మున్సిపల్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం పాల్గొన్నారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి నన్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఉపాధి హామీ కార్డులు లేని పేదలందరికీ 12 వేల రూపాయలు నగదు వర్తింపజేయాలని పేదలకు రేషన్ కార్డులు ఇండ్ల స్థలాలు అందజేయాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన గ్యారంటీ పథకాలను అమలు చేయాలని కోరారు మున్సిపాలిటీల్లో కార్పొరేషన్ లో ఉపాధి కార్డులు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింప చేయాలని కోరారు రేపటి నుంచి జరిగే గ్రామసభల్లో వార్డుల వారీగా ఉపాధి హామీ కార్మికులను గుర్తించాలని కోరారు అనంతరం మున్సిపల్ కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు సిపిఎం పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు ఇందిరమ్మ రాజ్యంలో పేదలందరికి సంక్షేమ పథకాలు అందజేస్తాంఅని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ చలపతిరావు జిల్లా నాయకులు సుంకర సుధాకర్ తోట నాగేశ్వరావు మచ్చామని నిరుపేదలు పాల్గొన్నారు.

## రాజీవ్ స్వగృహ ఇళ్లను కాపాడండి

# అర్హులైన పేదలకు ఇవ్వండి

**ఖమ్మం రూరల్, జనవరి 20, మహా:** రాజీవ్ స్వగృహను కావాలని నిర్లక్ష్యం చేస్తూ ప్రభుత్వ ఆస్తులను ధనాన్ని వృధ చేస్తున్నారని ఎంతో మంది పేదలకు తలదాచుకోవటం కోసం గత వై ఎస్ రాజశేఖర్రెడ్డి ప్రభుత్వం పేదల కళను సాకారం చేయటం కోసం కట్టుబడి చేసిన రాజీవ్ స్వగృహను నిర్లక్ష్యంతో శిదిలఅవస్థకు చేరినప్పటికి కనీసం పాలకులు పట్టించుకోవటం లేదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం తీవ్రంగ విమర్శించారు. ఈ రోజు సిపిఐ ప్రతినిధి బృందం రాజీవ్స్వగృహ ఇళ్ళను సందర్శించింది ఈ సందర్భంగా సలాం మాట్లాడుతూ భవనలు కట్టి 20సంవత్సరాలు కావస్తున్న నిధులు విడుదల చేయకుండ గత ప్రభుత్వం అడ్డుకుందని పేదలకు ఇళ్ళ కూడ ఇవ్వలేదని సిపిఐ పార్టీ అనేక సార్లు అధికారులకు పాలకుల దృష్టికి తీసుకెల్లాటం జరిగిందని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చేసి రాజీవ్ గృహ కల్ప పనులను పూర్తి చేసి తక్షణమే పేదలకు ఇవ్వాలని వేల మంది కుటుంబలు తలదచుకొనే అవకాశం ఉంటుందని ఇప్పటికే ఇళ్ళ కోసం ఇళ్ళ స్థలాలు కోసం అనేక మంది దరఖాస్తు చేసుకున్నారని వీరిలో అర్హలను గుర్తించి పేదలకు ఇవ్వాలని లేకపోతె సిపిఐ పార్టీ రాజీవ్స్వగృహ ఇళ్ళను పేదలకు పంచుతామని హేచ్చరించారు. ఈ ప్రతినిధి బృందంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబాశివారెడ్డి మాట్లాడారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించింది కాబట్టి ఇప్పుడు ఉన్నది కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఆ రోజు ముఖ్య మంత్రి రాజశేఖర్రెడ్డి ఆశయాలను సాధించటం కోసం జిల్లా మంత్రులు కృషి చెయ్యలని ప్రభుత్వ ఆస్తులను కాపాడుతూ పేదలకు తలదచుకునే అవకాశం ఇవ్వాలని సాంబాశివారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబాశివారెడ్డి, త్రి టౌన్ ఏరియా కార్యదర్శి నూనెశేశిధర్, జాలా నర్సింహారావ్, ఎండీ రెహమాన్, శేఖర్నాయక్, చానా, మొహమ్మద్ రఫీ, ఎండీ అదిల్, ఎండీ అతిక్ తదితరులు పాల్గున్నారు..





# మహిళ ఆరోగ్యమే సమాజ ఆరోగ్యం

● మహిళలు వ్యక్తిగత ఆరోగ్యం పై దృష్టి సాధించాలి



**కామేపల్లి జనవరి 20 (మహా ):** సోమవారం మండల పరిధిలోనిగోపాలపురం మరియు ఊట్కూరు గ్రామాలలో జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కళావతి భాయ్ ఆధ్వర్యంలో ఆరోగ్య అంశాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు అందులో భాగంగా పోలూరి రాము జానపద కళాబృందం వారి పల్లె సుద్దుల కళారూపాల ద్వారా వీధి నాటకం ద్వారా ఆరోగ్య అంశాల పైన గర్భిణీ స్త్రీలు శ్రద్ధ తీసుకోవాల్సినదిగా పాటల రూపంలో తెలియపరిచారు మాతృ శిశు మరణాలు పౌష్టికాహారం పై అవగాహనకల్పించారు టీబి, లెప్రసీ క్యాన్సర్ వ్యాధులపై , సీజనల్ వ్యాధులుపరిసరాల పరిశుభ్రత మత్తు పదార్థాలపై నాటిక ద్వారా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ చందు నాయక్ స్థానిక డాక్టర్ చందన డెమో అధికారి సాంబశివ రెడ్డి ఎన్ హెచ్ ఎం పద్మ సిహెచ్ఓ సుధా రాణి హెచ్ ఈ ఓ వెంకటేశ్వర్లు సూపర్వైజర్ రాధాకృష్ణ, తిరుమల రావు రమణ ఉష ,ఆశ వర్కర్స్ మరియు కళాజాత బృందం వారి పేర్లు పోలూరి రాము తదితరులు పాల్గొన్నారు




# ఖమ్మం లో విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధి

**ఖమ్మం సిటి, జనవరి 20, మహా:** వేసవి కాలంలో అధికంగా ఏర్పడే విద్యుత్ డిమాండ్ ను ఎదుర్కొనేందుకు ఖమ్మం లో విద్యుత్ శాఖ కీలకమైన చర్యలు చేపట్టింది. ఖమ్మం అర్బన్ ఉపకేంద్రంలో రెండు కొత్త ఎనిమిది మేవీయా ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా సామర్థ్యాన్ని పెంచింది. ఈ పనులకు రెండు కోట్ల పదమూడు లక్షల వ్యయం చేశారు. ధ్వంసలాపురం శలాపురం ఉపకేంద్రంలో తక్కువ సామర్థ్యం ఉన్న ఎనిమిది మేవీయా ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో పదిహేనిన్నర మేవీయా ట్రాన్స్‌ఫార్మర్ ను అమర్చారు. ఈ పనుల కోసం ఒక కోటి అరవై లక్షలు ఖర్చు చేశారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలను సర్కిల్ అధికారి సురేంద్ర ఆధ్వర్యంలో విజయవంతంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి బాబురావు, టౌన్ కార్యనిర్వాహక ఇంజినీర్ రామారావు, ఎంఆర్‌టి ఇంజినీర్ బద్రు పవర్, టౌన్2 ఉపఖండాధికారి యాదగిరి, విభాగ ఏఈలు, ఎంఆర్‌టి సిబ్బంది పాల్గొన్నారు. ఈ చర్యలతో ఖమ్మం జిల్లాలో విద్యుత్ సరఫరా మరింత బలపడుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు

● పథకాల లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ..అర్హులెవరు ఆందోళన పడవద్దు

సర్వే ప్రక్రియను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్









**ఖమ్మం , జనవరి 20, మహా:** అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టర్, స్థానిక 11వ డివిజన్ కవిరాజ్ నగర్, ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు గ్రామంలో కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పర్యటించి, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలు కోసం సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న తీరును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంబిస్తున్న విధానాలను, సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ పరిశీలించారు. తప్పిదాలకు తావు లేకుండా ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. సర్వే లో తీసుకుంటున్న సమాచారం, వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇంటికి సంబంధించి దరఖాస్తు దారుల వివరాలు పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లకు ప్రత్యేక యాప్ ద్వారా పూర్తి పారదర్శకంగా సర్వే ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. మొదటి విడతగా ఇంటి స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయనున్నట్లు, విడతలుగా అర్హులైన ప్రతి ఒక్కరికి స్థలం తో పాటు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. రైతు భరోసా కింద సాగుకు యోగ్యం కాని భూములను అత్యంత జాగ్రత్తగా గుర్తించాలని, అర్హుల ఎంపిక చాలా ముఖ్యమన్నారు. వివిధ శాఖల ద్వారా, గ్రామ పంచాయతీల ద్వారా ఇచ్చిన మైనింగ్ లీజులు, లే అవుట్ అనుమతులు, ఇటుకబట్టీల, మట్టి తోలకం, నాలా కన్వర్షన్ తదితర అనుమతుల క్రాస్ చెక్ చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో వెళ్లి సేకరించిన ప్రతి విషయాన్ని స్పష్టంగా నమోదు చేయాలన్నారు. భూముల స్థితిని బట్టి రైతులకు ఇబ్బంది లేకుండా సాగుకు యోగ్యం కానీ భూముల వివరాలను అధికారులు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. సాగుకు యోగ్యం కాని భూములకు రైతు భరోసా వర్తించదని తెలిపారు. పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి నాలుగు పథకాలు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన అందరికి రేషన్ కార్డు అందజేయడం జరుగుతుందని తెలిపారు. జాబితాలో తమ పేరు లేదని, తమ వద్దకు సర్వే కు రాలేదని ఆందోళన వద్దని, ఇటువంటి వారు గ్రామ/వార్డు సభల్లో, ఎంపిడివో, తహాశీల్దార్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాల్లో దరఖాస్తు చేయాలని ఆయన అన్నారు. ఇట్టి దరఖాస్తుల పరిశీలన చేసి, అర్హులకు లబ్ది చేకూర్చడం జరుగుతుందని అన్నారు. ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కలెక్టర్ కోరారు. గ్రామ సభల్లో సర్వే ప్రకారం లబ్ధిదారుల ప్రాథమిక జాబితా ప్రదర్శించడం జరుగుతుందని, అభ్యంతరాల స్వీకరణ, మిస్ అయిన వారి నుండి దరఖాస్తుల స్వీకరణ చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తనిఖీల సందర్భంగా ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాం ప్రసాద్, వార్డ్ ఆఫీసర్ అర్చన, అధికారులు, తదితరులు ఉన్నారు.

# మిర్చి పత్తి రైతులకు మద్దతు ధరలు కల్పించాలి

- రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు
- పత్తికి పదివేలు మిర్చికి పాతికవేలు ధర ప్రకటించాలి
- రైతుల బోనస్ డబ్బులు ఎకౌంట్లో జమ చేయాలి
- రైతు భరోసా పదిహేను వేలు అందించాలి

మందా సైదులు

**మధిర, జనవరి 20, మహా:** రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం(AIKS) ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి తాసిల్దార్ కి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మంద సైదులు మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో రైతాంగం పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కాక రైతులు తీవ్ర అప్పులు ఊబిలో కూరుకు పోతున్నారని రైతాంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు పలు డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని కోరారు మిర్చి పాతిక వేలు క్వింటాలుకు పత్తి కి పదివేలు క్వింటాలకు మద్దతు ధర కల్పించాలి ధాన్యం అమ్మిన రైతులకు బోనస్ డబ్బులు వెంటనే అకౌంట్లో జమ చేయాలి ఖరీఫ్ రబీ సీజన్ల రైతు భరోసా పదిహేను వేలు రూపాయలు రైతుల ఎకౌంట్లో జమ చేయాలి రుణమాఫీ రాని రైతులందరికీ వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేయాలి కొత్త రుణాలు మంజూరు చేయాలి పై డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించవలసిందిగా సిఐటియు జిల్లా నాయకులు శీలం నరసింహారావు పడకంటి మురళి వడ్రానపు మధు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తేలపోలు రాధాకృష్ణ ఓట్ల శంకర్రావు మహిళా సంఘం నాయకులు గౌరరాజు ధనలక్ష్మి రైతు సంఘం నాయకులు మద్దాల మహేందర్ మరియు ఇతర రైతులు తాసిల్దార్ కి వివరించడం జరిగింది.





ముదిగొండ పిహెచ్సిని సందర్శించి పరిశీలించిన మలేరియా జిల్లా అధికారులు


# పిహెచ్సిని సందర్శించిన మలేరియా అధికారులు

**ముదిగొండ జనవరి 20(మహా న్యూస్ ):** మండల కేంద్రమైన ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పిహెచ్సి)ను జిల్లా మలేరియా అధికారి డాక్టర్ వెంకటరమణ, అసిస్టెంట్ అధికారి వెంకట్ యాదవ్ సోమవారం సందర్శించారు.ఈసందర్భంగా ఆసుపత్రిలో ఫార్మసీ,ల్యాబ్,వ్యాక్సిన్ గదులను పరిశీలించి పలు రికార్డులను తనిఖీ చేశారు.వైద్యాధికారి అమూల్యతో వారు మాట్లాడి ఫైలేరియా కేసులు గురించి అడిగి తెలుసుకున్నారు.సమయపాలన పాటించి రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు.ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ లత,స్టాఫ్ నర్స్ కుమారి,ఫార్మసిస్టు సత్యవతి,ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డిబోయిన రామారావు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి గ్రామసభలు

- నాలుగు పథకాల అర్హుల లిస్ట్ ను ప్రకటించనున్న అధికారులు
- లిస్ట్ లో పేరు లేనివారికి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించిన ప్రభుత్వం..
- దరఖాస్తు ఫామ్ ను విడుదల చేసిన ప్రభుత్వం..
- అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందజేస్తామంటున్న కలెక్టర్

**పాలేరు, జనవరి 20, మహా:** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెడుతున్న నాలుగు పథకాలను అమలు చేసే సమయం రానే వచ్చింది. ఈనెల 26 గణతంత్ర దినోత్సవం రోజున ఆ నాలుగు పథకాలను అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు గత నెల రోజులుగా ఆ పథకాలకు సంబంధించిన సర్వేను పూర్తి చేసింది. ఇప్పటికే అర్హులైన లబ్ధిదారుల పేర్ల లిస్ట్ ను ప్రభుత్వం ప్రకటించగా, తిరిగి రీసర్వే చేసింది. అనంతరం అర్హులతో కూడిన లిస్ట్ ను విడుదల చేసింది. ఈ విషయంలో గ్రామ స్థాయిలో విమర్శలు రావడంతో ప్రభుత్వం వెంటనే స్పందించింది. నిజంగా అర్హత ఉండి లిస్ట్ లో పేర్లు రాని వారికోసం తెలంగాణ ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. అర్హత కల్గిన ప్రతి ఒక్కరికి పథకాలను అమలు చేయాలనే ఉద్దేశ్యంతో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇచ్చింది. అందుకు గాను నాలుగు పథకాలకు ఒకే దరఖాస్తు ఫారం ను ప్రభుత్వం విడుదల చేసింది. గ్రామసభల్లో ప్రతి ఒక్కరు అర్హత కల్గిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని ప్రకటించింది. అంతే కాకుండా రెవెన్యూ, మండల పరిషత్ కార్యాలయం లో దరఖాస్తు చేసుకోవచ్చని ప్రభుత్వం చెప్పింది. ఈ మేరకు రెవెన్యూ, మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసింది. దీంతో ప్రజలు, అర్హత కల్గిన వారు దరఖాస్తులు చేసుకుంటున్నారు. నాలుగు పథకాలకు లిస్ట్ లో



తెలంగాణ ప్రభుత్వం
గ్రామ పంచాయితీ ................. , .................మండలం
ధరఖాస్తు
తేది: ............

1. రేషన్ కార్డ్ కొరకు ☐ ఇందిరమ్మ ఇండ్లు కొరకు ☐/ రేషన్ కార్డ్ సవరణ కొరకు ☐
   రైతు బరోసా ☐ ఇందిరమ్మ ఆత్మీయ బరోసా ☐
2. ధరఖాస్తుదారుని (ఇంటి యజమాని) పేరు : ____________
3. స్త్రీ ☐ పురుషుడు ☐ ఇతరములు ☐
4. కులము : ____________
5. పుట్టిన తేది : ____________
6. ఆధార్ నెంబర్ : ☐☐☐☐☐☐☐☐☐☐☐☐
7. రేషన్ కార్డ్ నెంబర్ (ఉన్నట్లయితే) : ____________ (చేర్పులు)
8. పేరు తొలగించ వలసిన రేషన్ కార్డు నెంబర్ ____________ (తొలగింపులు)
9. మొబైలు నెంబర్ : ____________
10. వృత్తి : ____________, 11. ఖాళీ స్థలం వివరాలు: ____________
    అడ్రసు : ఇంటి నెంబర్ : ____________, వీధి : ____________,
    గ్రామం / మున్సిపాలిటీ : ____________.
12. బ్యాంకు ఎకౌంటు నెంబర్ ____________, IFSC కోడ్ : ____________
13. జాబు కార్డు నెంబర్ ____________
14. కుటుంబ సభ్యుల వివరాలు:

| క్రమ సంఖ్య | పేరు | దరఖాస్తు దారునితో సంబంధం | లింగం | పుట్టిన తేది | ఆధార్ నెంబర్ |
|---|---|---|---|---|---|
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |

పైన సమర్పించిన వివరాలు అన్నీ వాస్తవమని ధృవీకరిస్తున్నాను.

పేరు లేని వారికి దరఖాస్తు చేసుకునేందుకు మరో అవకాశం కల్పించింది. ఏఒక్క పథకానికి అర్హత కల్గిన వారు.. లేదా..? నాలుగు పథకాలకు అర్హత ఉన్న వారు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. ఈనెల 21 నుంచి 23 వరకు రెవెన్యూ, మండల పరిషత్ కార్యాలయంలో కానీ, గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది.

**రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకునేవారు జతచేయాల్సినవి..**

1) దరఖాస్తు దారులు కచ్చితంగా భార్యాభర్తల పేర్లు, వారి పిల్లల పేర్లు దరఖాస్తులో రాయాలి..
2) భార్యాభర్తలు, వారి పిల్లల ఆధార్ కార్డుల నెంబర్లు రాయాలి..జిరాక్స్ లు జతచేయాలి
3) భర్త, భార్య వారి తల్లిదండ్రుల రేషన్ కార్డులో ఉంటే ఆ కార్డుల జిరాక్స్ లు జత చేయాలి..
4) రెవెన్యూ కార్యాలయంలో కానీ గ్రామసభలో కానీ దరఖాస్తు చేసుకోవాలి..

**భూమి లేని నిరుపేదలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి దరఖాస్తు చేసుకునేవారు..**

1) కుటుంబంలో ఏ ఒక్కరికి కుంట వ్యవసాయభూమి లేని వారు అర్హులు..
2) కుటుంబంలో ఏ ఒక్కరికి ప్రభుత్వం ఉద్యోగం లేని వారు అర్హులు..
3) గతేడాది కనీసం 20రోజులు ఉపాధి హామి పనికి వెళ్ళిన వారు... అందుకు సంబంధించిన జాబ్ కార్డు జిరాక్స్ ను అప్లీకేషన్ కు జత చేయాలి.
4) కుటుంబ సభ్యులందరి ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ లు జత చేయాలి..
5) కుటుంబంలో మహిళా బ్యాంక్ ఖాతా బుక్ జిరాక్స్ జాతి చేయాలి. మహిళా లేకుంటే పురుషుడిది బ్యాంక్ ఖాతా బుక్ జిరాక్స్ జత చేయాలి..

**రైతు భరోసా కు దరఖాస్తు చేసుకునే వారు**

1) భూమి పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్
2) బ్యాంక్ ఖాతా బుక్ జిరాక్స్
3) ఆధార్ కార్డ్ జిరాక్స్

**ఇందిరమ్మ ఇండ్లు**

1) ఆధార్ కార్డు జిరాక్స్
2) రేషన్ కార్డు జిరాక్స్

# రైతు కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపచేయాలి

- ఉపాధి హామీ కూలికి వెళ్ళిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందజేయాలి
- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు డిమాండ్



పాలేరు, జనవరి 20, మహా: రైతు కూలీలు వ్యవసాయ కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపచేయాలని ఉపాధి హామీ పనికి వెళ్ళిన ప్రతి ఒక్క సభ్యుడికి ఇంద్రమ్మ భరోసా ఆత్మ భరోసా ను అందజేసి ప్రతి ఒక్కరికి సంవత్సరానికి 12 వేల రూపాయలను అందజేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీనివాస్ డిమాండ్ చేశారు సోమవారం మండల కేంద్రంలోని యడవల్లి పద్మారెడ్డి భవనంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీల్లో భాగంగా ఉపాధి హామీ పనికి వెళ్ళిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపు చేస్తామని చెప్పి, నేడు ఉపాధి హామీ పనికి 20 రోజులు వెళ్లిన వారికి మాత్రం వర్తింప వర్తింప చేస్తానని చెప్పటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఎలాంటి షరతులు లేకుండా ఉపాధి హామీ పనికి వెళ్లిన ప్రతి ఒక్కరికి సంవత్సరానికి రూ.12 వేలు అందజేయాలని,ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పథకం పనికి వెళ్లిన వారందరికీ రూ.12000, అందజేయాలని, అలాగే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎస్సీ, ఎస్టీలకు రూ .6 లక్షల రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చారని ఇంతవరకు ఇవ్వలేదని ఆయన విమర్శించారు.సమావేశం అనంతరం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు .అనంతరం తాహసిల్దార్ కరుణశ్రీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఉపాధి హామీ పనికి వెళ్లిన వారందరికీ వర్తింపచేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కర్ణబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చిట్టూరి వెంకన్న, రైతుసంఘం మండల అధ్యక్షులు తోటకూరి రాజశేఖర్, సీనియర్ నాయకులు శీలం గురుమూర్తి, మల్లెల సన్మతరావు, మూడు గన్యనాయక్, కందుల బాబు, వెంగళరావు, గోవిందరెడ్డి, నిమ్మల ఉప్పయ్య, నర్సిరెడ్డి, హరిలాల్, ఎస్.కె.బాబు డాక్టర్ బాబు, సైదులు, బాలయ్య, భిక్షంనాయక్ తదితరులు పాల్గొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శిగా తాళ్లూరి వెంకటేశ్వరరావు ఎన్నిక.. మండల కేంద్రంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశంలో ఆ సంఘం నూతన మండల కార్యదర్శిగా తాళ్లూరి వెంకటేశ్వరరావు ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు